

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

17 ఫిబ్రవరి 2026 పేజీలు : 08 మంగళవారం



05 పేజీలో

# ఎడ్లబండి ఎటువాయెనో..

“చలికాలం ముగిసి.. ఎండాకాలంలో అడుగు పెడుతున్న సందర్భమంటేనే.. మదిలో పాతతరం రోజులు నాటి తీపి అనుభూతులతో కూడిన జ్ఞాపకాలు ఎన్నో సుడులు తిరుగుతూ ఉంటాయి. వ్యాపారం, వాణిజ్య, ఉద్యోగ, ఇతర అనేక రంగాల నిమిత్తం దేశ విదేశాల్లోనూ, రాష్ట్రం మహా నగరాలు, పట్టణాల్లో స్థిరపడిన ఆనాటి కాలానికి చెందిన గ్రామీణల్లో సైతం నేటికీ పల్లె సీమల్లో హాయిగా ఎడ్లబండ్లపై సవారి చేసిన ఆలోచనలు.. భావోద్వేగాలు చాలావరకు అల్లుకుపోయి ఉండడంతో మనసంతా తాము పురుడు పోసుకున్న మారుమూల గ్రామాల చుట్టూనే అల్లుకుపోయి అనుక్షణం జ్ఞాపకాలతో మెదులాడుతూ ఉంటాయి. చిన్న వయసులో ఆడిన చిలిపి ఆటలు.. చేసిన పసిప్రాయపు చేష్టలు.. అల్లర్లు, పంట పొలాలు చుట్టూ సరదాగా గంతులు వేస్తూ చేసిన విన్యాసాలు, తల్లిదండ్రులు, స్నేహితులతో కలిసి గడిపిన మధుర క్షణాల్లో ఎడ్లబండ్లపై సవారి చేసిన తీపి జ్ఞాపకాలు నేటికీ తట్టి లేపుతుంటాయి. అలాంటి అందమైన..అరుదైన జ్ఞాపకాల్లో ఎడ్ల బండి యాది కూడా ఒకటిగా చెప్పవచ్చు.”

- అక్రమాలకు కేరాఫ్‌గా అధికారి
- చక్రం తిప్పుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి
- ఇదే కావలిలో హాట్ టాపిక్ !



# ఫారెస్టులో.. అంతులేని అవినీతి



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణం పరిసర ప్రాంతాల్లో ఫారెస్ట్‌కు సంబంధించిన అనేక భూములు.. దానికి సంబంధించిన స్థలాలు ఉన్నాయి. వ్యవస్థలో ఫారెస్ట్ వ్యవస్థ అనేది ఒక ప్రత్యేకత. రైల్వే జోన్‌కి ఏవిధంగా హక్కులు, అధికారాలు ఉన్నాయో.. అదేవిధంగా ఫారెస్ట్ వ్యవస్థ కూడా హక్కులు, హద్దులు ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో ఫారెస్ట్ ఆఫీసులో ఓ ఉన్నతాధికారికి త్వరలో ఉద్యోగ విరమణ సమయం దగ్గర పడుతుండడంతో ఒక ఔట్‌సోర్సింగ్ ఫారెస్ట్ గార్డుని, కొంత మంది వ్యక్తుల్ని ఏర్పరచుకొని అక్రమ దందాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఈ ఉన్నతాధికారి ఓ బహుళ అంతస్తు నిర్మిస్తున్నట్లు సమాచారం. ఈ నిర్మాణానికి కావలసిన నగదు, ఇతర వస్తు సామాగ్రి కావలి పట్టణం నుంచి ఆ ఔట్‌సోర్సింగ్ గార్డు సమకూరుస్తున్నట్లు సమాచారం. కావలి పట్టణంలో ఈ విషయం చర్చగా మారింది. ఔట్సోర్సింగ్ లో పనిచేస్తున్న ఫారెస్ట్‌గార్డ్ తనకు రాజకీయ పలుకు బడి ఉందని ప్రజలకు చెప్పుకుంటూ.. ప్రజల దగ్గర కొంత నగదును కూడా వసూలు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఉండాలవాగు ఫారెస్ట్‌లోనే కర్రను అక్రమంగా తొలగించే అక్రమార్కుల దగ్గర తను మామూలు వసూలు చేస్తున్నట్లు ఒక వాదన ఉంది. ఈ ఔట్సోర్సింగ్ ఫారెస్ట్ గాడ్..

2లో

కావలి నియోజకవర్గం ప్రాంతంలో ఉన్న ఫారెస్ట్‌లో అంతు లేని అవినీతి సాగుతోంది. ఉద్యోగ విరమణకు దగ్గర్లో ఉన్న ఆ అధికారి.. అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణ వెలువెత్తుతున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న ఈతంగం కావలిలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ ఉన్నత అధికారి పాలకుల అండదండలతో చెలరేగిపోతున్నట్లు సమాచారం.

# విన్నపాలు.. వినవలె

- కలెక్టరేట్‌కు అర్జీదారుల బారులు
- క్షేత్రస్థాయిలో పరిష్కారం కానీ అర్జీలు.. జిల్లా కేంద్రానికి పరుగులు


02 పేజీలో

స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ మురళి, డిపిఓ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

– నెల్లూరు, మేజర్‌న్యూస్ :



# ‘పది’ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో ఈనెల 23 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, మార్చి 16వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని డీఆ ర్వో వారి ఛాంబర్‌లో ఇంటర్, పది పరీక్షలపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో విజయ్ కుమార్ మాట్లాడుతూ.. పరీక్షల

-మిగతా 2లో

# చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

జిల్లా ఎస్పీ డాక్టర్ అజితా వేజేండ్ల

>> 2లో..




“జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించిన ఎస్పీ.. వారితో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# గిన్నెభిక్షలో భక్తి పారవశ్యం

## పొదలకూరులో ఆదిభిక్షువుగా విహరించిన రామలింగేశ్వర స్వామి

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

మహాశివరాత్రి ఉత్సవాల వేళ పొదలకూరు పురాతన శివాల యంలో కొలువైన శ్రీ కామాక్షితాయి రామలింగే శ్వర స్వామి వారు సోమవారం రాత్రి పట్టణ పురవీధుల్లో ఆదిభిక్షువుగా విహరించి గిన్నె భిక్ష స్వీకరించారు. ఈ వేడుక నేత్రపర్వంగా, భక్తి పరవశంతో సాగింది. స్వామివారు భిక్షాటనకు పురవీధుల్లోకి విచ్చేయగానే ఇళ్ల ముందర భక్తులు దీపాలు వెలిగించి, కర్పూర హారతులు సమ ర్పించి, కాయలతో గిన్నెలో భిక్ష వేశారు. "హర హర మహాదేవ శంభో శంకరా" అంటూ మారు మోగిన శివనామస్మరణతో పట్టణం అంతా ఆధ్యాత్మికోత్సాహంతో కళకళలాడింది. పురాణా ల్లో చెప్పినట్లుగా, పార్వతీదేవిని వివాహం చేసు కునే సందర్భంలో సప్తఋషులు పరమేశ్వరునికి సహకరించగా, తన కళ్యాణ మహోత్సవంలో భక్తులందరినీ భాగస్వామ్యం చేయాలనే సంకల్పం తో శివుడు గిన్నె భిక్ష కార్యక్రమాన్ని ఆచరిస్తాడని శివాలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ స్వామి వివరించారు. భక్తులు తెలుసో, తెలియకో చేసిన పాపాలను స్వామివారు భిక్ష రూపంలో స్వీక రించి, గిన్నె భిక్ష ద్వారా వాటిని తొలగిస్తారనే గాఢ విశ్వాసం భక్తుల్లో నెలకొని ఉంది. కళ్యాణ మహోత్సవానికి ముందు రోజున గిన్నె భిక్ష నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని పొదలకూరు మండల బ్రాహ్మ ణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. ఉభయకర్తలుగా పొదలకూరు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివ కుమార్ శర్మ, స్వామి, సిసిఆర్ ప్రసాద్, ఎ.క్రిష్ణమూర్తి, యమ్. రాజశేఖర్, పీబీఎస్‌వి ప్రసాదరావు, బి.గోపాల కృష్ణమాచార్యులు వ్యవహరించారు. భక్తి, ఆచార సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ గిన్నెభిక్ష కార్యక్రమం మహాశివరాత్రి వేడుకలకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చింది.





# విన్నపాలు.. వినవలె

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శు క్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ మురళి, డిపిఓ వసుమతి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కృష్ణ కుమార్, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబం ధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదా రుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబం ధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారు లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్‌యల్‌ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని శాఖలలో అర్హత కలిగిన వారందరికీ రానున్న నెల లోపల పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. అవస రమైన శాఖలలో పానల్ జాబితాలను తయారు చేసి పదోన్నతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని శాఖలలో ఎప్పటినుంచో సర్వీస్ లో ఉంటూ పదోన్నతులు పొందని వారు ఇంకా ఉన్నారని క్రిమినల్ కేసులు లేని శాఖ పరమైన కేసులు లేని వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## 'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేవి ధంగా, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికా రులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహిం చేందుకు సన్నద్ధం కావాలన్నారు. ఇంటర్మీడియట్ అధికారి వరప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 23 నుంచి మార్చి 24 తేదీ వరకు జిల్లాలో 81 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరాలకు సంబంధించి 53404 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఏమైనా సందేహాలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 0861-2320312 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచిం చారు. జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు మాట్లాడుతూ.. జిల్లాలో మార్చి



16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు 9.30 నుండి మధ్యాహ్నం 12.45 వరకు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 174 సెంటర్లలో 28589 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. అలాగే మార్చి 2 తేదీ నుంచి 13వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ ఇంటర్ పరీక్షలు, మార్చి 16 నుంచి 28 వరకు ఏపీ ఓపెన్ స్కూల్ టెన్త్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలెటర్లు, పరీక్షల తనిఖీ బృందాలను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వర ప్రసాద్ రావు, డిఇఓ ఆర్ బాలాజీ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్‌లో అంతులేని అవినీతి !

(మొదటి పేజీ తరువాయి)

ఫారెస్టు కార్యాలయమంతా తన కబంధహస్తాల్లో పెట్టుకో వడం.. ఆ గార్డు ఏది చెబితే, అది అధికారులు వినడం విచిత్రంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఫారెస్ట్ ప్రాంతంలో సామాన్యులు ఎవరైనా ఆ ప్రదేశంలో వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు కఠినంగా ఉంటాయి. అయితే ప్రస్తుతం ఫారెస్ట్ ఔట్సోర్సింగ్ గార్డు మాత్రం.. తన సామ్రాజ్యాన్ని స్థాపించుకొని 'ఏమైనా చేసుకోండి.. నాకు మాత్రం బహుమానాలు ఇస్తే చాలు' అని ప్రచారం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఫారెస్టులో ఏది జరిగినా ఆ గార్డు, ఆ ఫారెస్ట్ అధికారి పేరు వినపడుతుండటం గమనార్హం. కావున ఈ విషయంలో ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి ఇక్కడ జరుగుతున్న అక్రమాలను, అన్యాయాలపై సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, విపక్షాలు కోరుతున్నాయి.

## చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదు దారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 132 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదు లపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, డిసిఆర్బి సిఐ రామారావు, మహిళా స్టేషన్ సిఐ సుబ్బారావు, ఎస్బి-1 సిఐ వెంకటేశ్వరరావు, ఎస్బి-2 సీఐ శ్రీనివాస్ రెడ్డి, కంప్లైంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్నిలా..**

- ఇందుకూరుపేట పరిధికి చెందినటువంటి వ్యక్తిని మరియు అతని స్నేహితుడిని, అనంతపురంకు చెందిన రాజు అనే వ్యక్తి, వాట్సప్ ద్వారా పరిచయమై సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి, ఒక్కొక్కరు వద్ద లక్ష యాభై వేల రూపాయలు తీసుకొని, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వ్యక్తిని, సంతపేటకి చెందిన వెంకట్రావు అనే వ్యక్తి చీటీలు వేయించుకొని, నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని, మోసపోయామని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- బిట్రగుంట పరిధికి చెందిన మహిళను, తన భర్త అత్తమామలు వేధిస్తున్నారని, భర్త చెడు వ్యసనాలకు బానిసై మానసికంగా శారీరకంగా ఇబ్బంది పెడుతున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.
- కోట పరిధికి చెందిన వృద్ధురాలిని, తన పెద్ద కుమారుడు భార్య, మనవడు బెదిరిస్తూ, తన అనుమతి లేకుండా తనకు జీవనాధారం కోసం ఉంచుకున్నటువంటి పొలంలో నారు వేశారని, అడిగితే దాడి చేశారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.
- కలిగిరికి చెందిన మహిళ యొక్క కుమార్తె, 03.02.26 నుండి కనిపించడం లేదని, ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.
- చిన్న బజారుకు పరిధికి చెందిన వ్యక్తిని, తన స్నేహితుడు ముజ్మల్ తనని కొట్టి గాయపరిచినట్లు, చిన్న బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు, ప్రస్తుతం కోర్టులో కేసు విచారణలో ఉందని, ముజ్మల్ తన మనుషులతో బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

# డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి అపూర్వ స్పందన


## స్థానిక వినియోగదారుల నుంచి 7 ఫిర్యాదులు స్వీకరణ



**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** సమస్య రహిత వాతావరణం మధ్య నాణ్యమైన నిరంతర కరెంటు సరఫరాను అందించడమే లక్ష్యంగా పెంచుకున్న ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివ శంకర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని దర్గామిట్ట వద్దనున్న విద్యుత్ భవన్ స్కాడా సమావేశ మందిరంలో నెల్లూరు జిల్లాలోని 5 విద్యుత్ ఆపరేషన్ డివిజన్ల పరిధిలోని ప్రజలు, వినియోగదారుల సౌకర్యార్థం నిర్వహించిన 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమానికి జిల్లాలోని అన్ని డివిజన్ల నుండి మొత్తం 7 ఫిర్యాదులు అందినట్లు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కె.రాఘవేంద్రం తెలిపారు. రోడ్లవిస్తరణ పనుల వల్ల విద్యుత్ పోల్స్ ఎత్తు తగ్గాయని, సెలూన్ షాపులకు ప్రభుత్వ రాయితీ మంజూరు, త్రీ ఫేస్ కన్వర్షన్, రీడింగ్, లో వోల్టేజ్ సమస్యలు, వ్యవసాయ రంగానికి నూతన సర్వీసులు, అలాగే గృహ విద్యుత్ సర్వీసులకు టైటిల్ ట్రాన్స్ ఫర్ తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నాయని ఈ సందర్భంగా ఎస్ఈ తెలిపారు. ప్రజలు, వినియోగదారుల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని, సమస్యలపై అందిన ఫిర్యాదుల తాలూకు వివరాలను సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లకు వెంటనే తెలియజేసి, రెక్టిఫికేషన్ పూర్తి చేసిన అనంతరం తిరిగి ఫోటోతో సహా నివేదిక పంపించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం 'డయల్ యువర్ ఎస్ఈ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యుత్ సేవల పరంగా తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్, నెల్లూరు టౌన్, రూరల్, విద్యుత్ ఆపరేషన్ డివిజన్లకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్.బాలచంద్ర, మన్నేపల్లి శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్లు తిరుపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలకు గురైన సీఆర్‌జెడ్ అటవీ భూములు

- రొయ్యలగుంటలుగా మారిన సముద్రతీరంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ భూములు
- అధికారులకు ఫిర్యాదు చేసినబీన బీజేపీ నేత మిడుతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పర్యావరణ సమతుల్యత జీవ వైవిధ్యం కాపాడాలని ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కన్జర్వేషన్ ఆఫ్ ఫారెస్ట్‌కు బిజెపి నేత మిడతల రమేష్ ఫిర్యాదు చేశారు నెల్లూరు జిల్లా సముద్రతీరంలో సుమారు 5000 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి. అటవీ చట్టాలను న్యాయస్థాన తీర్పులకు విరుద్ధంగా అటవీ భూములను వైట్ కలర్ నేరగాళ్లు తమ సొంత భూములుగా లీజులకు ఇస్తున్నారు. పాలకుల అండదండలతో రెవెన్యూ విద్యుత్ అధికారులు చట్టాల ఉల్లంఘనకు పాల్పడ్డారు. నిషేధిత భూములలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. సిఆర్జెడ్ భూములలోని మడ అడవులు అటవీ భూములలో విషపూరిత రసాయనాల వాడడం వలన ప్రకృతి సహజసంపద నాశనం అవుతోంది. నెల్లూరు జిల్లాలోని విడవలూరు మండలం వరిణి –ఊటుకూరు రెవెన్యూలలో తీర ప్రాంతంలో తాబేలు గుడ్డు పెట్టే ప్రాంతాలు ధ్వంసం అయ్యాయి. భూగర్భ జలాలు కలుషితమయ్యాయి. సముద్ర తీరంలో నీళ్లు కలుషితమై మత్స్య సంపద యొక్క లార్వా చాలా వరకు నశించింది. అటవీ సంపద ఆక్రమణల వలన వాతావరణ సమతుల్యత, జీవవైవిధ్యం ధ్వంసం అయ్యాయి. ప్రకృతి సమతుల్యతను కాపాడడం కోసం అటవీ చట్టాలు కనుగుణంగా ఆక్రమణలు తొలగించాలని రమేష్ వినతి పత్రంలో పేర్కొన్నారు.

# అధికారాలు లేని ఉత్సవవిగ్రహాలు

- జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులు
- అధికారాలిస్తారా పాలకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** స్థానికసంస్థల ఎన్నికల్లో హెూరాహెూరీగా పోటీలు పడి సాధించుకున్న జెడ్పిటిసి(మండల జిల్లాప్రాదేశిక నియోజకవర్గం), ఎంపిటిసి (మండల ప్రాదేశికనియోజకవర్గం) సభ్యులుగా గెలుపొందినవారు ఎలాంటి అధికారాలు, ప్రాధాన్యత లేకుండా ఉత్సవ విగ్రహాలుగా కొనసాగుతున్నారని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. ప్రజాస్వామ్యయుతంగా మండలస్థాయిలో, రెండు,మూడు పంచాయతీల స్థాయిలో ఎన్నికయ్యే తమకు తగిన అధికారాలివ్వాలని గతంలో తమ యూనియన్ల ద్వారా ఎన్నో పోరాటాలు చేసినా, పాలకులకు విన్నపాలు చేసినా ఏమాత్రం ఫలితమివ్వలేదు. ఎలాంటి అధికారాలు, కనీసప్రాధాన్యత లేకున్నా ఎన్నికల సమయంలో మాత్రం పోటీలుపడి అభ్యర్థులుగా ఆయా పార్టీల గుర్తులతో పోటీచేసి గెలుపొందుతుంటారు. 2019లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగగా కోవిడ్‌కారణంగా వాయిదా పడడం, కోర్టులో పిటిషన్లు తదితర కారణాలతో దాదాపు ఏడాదిపాటు ఫలితాలు వెల్లడికాలేదు. ఎట్టకేలకు ఫలితాలు వెలువడి గెలుపొందినవారు ప్రమాణస్వీకారాలు చేశారు. ఈఎన్నికలను తెలుగుదేశం బహిష్కరించింది. అయితే కొన్నిచోట్ల మాత్రం టిడిపి వ్యక్తిగతంగా గట్టి పోటీలు ఇవ్వడం, కొన్నిచోట్ల గెలుపొందడం జరిగింది. జెడ్పిటిసి సభ్యులుగా ఎన్నికైనవారిలో ఒకరిని రిజర్వేషన్‌నుబట్టి జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, ఎంపిటిసి సభ్యుల్లో ఒకరిని మండలాధ్యక్షుడుగా ఎన్నుకునే విధానం అమలులో ఉంది. ఆ ఎన్నికల సమయంలో మాత్రం బలాబలాలు తారుమారు కాకుండేలా ఆయా పార్టీలవారు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి తమ ప్రతినిధులను అక్కడకు తరలించి ఎన్నికలసమయంలో తీసుకొస్తుంటారు. పోటాపోటీగా ఉన్నచోట్ల సభ్యులకు సకలసౌకర్యాలు కూడా కల్పిస్తుంటారు. అయితే గత నాలుగు ఎన్నికలనుండి ఈ వ్యవస్థను మార్చి గతంలోలాగా పాతవిధానాన్ని పునరుద్ధరించాలని, జిల్లాస్థాయి ఓటర్లు అందరూ జెడ్పి చైర్మెన్‌ను ఎన్నుకునేలా, మండలస్థాయి ఓటర్లు మండలాధ్యక్షులను ఎన్నుకునేలా మార్చాలని ఆయా సంఘాలవారు కోరుతూనే ఉన్నారు. అయితే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఈవిధానమే కొనసాగుతోంది. జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు ప్రజలచేత ఎన్నుకోబడుతుండగా వారికి అవసరమైన చిన్నపాటి సమస్యలు పరిష్కరించేలా నిధుల కేటాయింపు కానీ, అధికారం కానీ లేనేలేదు. 1985కు ముందు పంచాయతీసమితిల వ్యవస్థ ఉంటుందే. జిల్లాలో ఉదయగిరి, ఆత్మకూరు, వింజమూరు, బుచ్చిరెడ్డిపాళెం, కోవూరు, కావలి, అల్లూరు, ఇందుకూరుపేట, వెంకటాచలం, గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట, వెంకటగిరి, పొదలకూరు, రాపూరు పంచాయతీ సమితిలు ఉండేవి. జిల్లాపరిషత్‌కు నేరుగా ఎన్నికలు జరుగుతుండేవి. సమితిల అధ్యక్షులు జెడ్పి సభ్యులుగా ఉంటుండేవారు. 1985తరువాత రాష్ట్రంలో మాండలిక విధానం అమలులోకి వచ్చింది. అప్పట్లో మండలాధ్యక్షులును, జిల్లా పరిషత్ అధ్యక్షులను నేరుగా ఎన్నుకునేవారు, మండలాధ్యక్షులు, పంచాయతీల సర్పంచ్‌లు సభ్యులు ఉండేవారు. అప్పట్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 46మండలాలు ఏర్పాటు చేశారు. కాగా 2001లో ఈవ్యవస్థను మార్చి జెడ్పిటిసి, ఎంపిటిసి విధానాన్ని అమలులోకి తెచ్చారు. అప్పటినుండి చైర్మెన్ల ఎన్నికల సమయంలో మాత్రమే సభ్యులకు విలువ, ప్రాధాన్యత ఉండడం అనంతరం ఎలాంటి అధికారాలులేని ఉత్సవవిగ్రహాలుగా కొనసాగుండడం కొనసాగుతోంది. వారు రెండునెలలకొకదపా జరిగే సమావేశాలకు హాజరుకావడం తప్ప నిధులు, అధికారాలు లేకుండా ఉంటున్నా ఎన్నికలసమయంలో మాత్రం ఎగబడి పోటీ చేస్తుంటారు. వ్యయప్రయాసలతో గెలుపొందుతుంటారు. ఈవిధానంతో అవిశ్వాసతీర్మానాలకు అవకాశం ఉంటుందని, పాతవిధానాన్ని అమలు చేయాలని పదేపదే పలువురు కోరినా ఫలితం లేకపోయింది. కనీసం గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్‌లకు అధికారులు, నిధులను కేటాయించే, వ్యయంచేసే అధికారాలు ఉండగా ఎక్కువస్థాయిలో ఓటర్లచేత ఎన్నుకోబడే తమకు కనీస అధికారాలివ్వాలని అరిచిగీపెట్టినా అలకించిన నాధులే లేరు. మారుతున్న పాలనాపరిణామాల దృష్ట్యానైనా పాలకులు జెడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులకు అధికారాలు ఇవ్వాలని, కొంతమేరకు నిధులు కేటాయించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## చిలకపాడులో బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చిలకపాడు గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి కళ్యాణ మహోత్సవం ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించబడింది. గ్రామంలోని శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో కళ్యాణం భక్తి శ్రద్ధలతో జరిగింది. శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలకు వేద మంత్రోచ్చారణల మధ్య కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు అగర సుబ్రహ్మణ్యా చారి నెల్లూరు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులి కొల్లు చిన్న బ్రహ్మయ్య చారి, దేవస్థాన ధర్మకర్తలు పులికొల్లు వీర బ్రహ్మేంద్ర చారి, ఆలయ అర్చకులు పులుకొల్లు వీరేంద్ర చారి, కళ్యాణ మహోత్సవ అర్చకులు దొడ్డోజ గిరేంద్రచారి, దక్షిణామూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుమళ్ళ జయమ్మకు నివాళి : ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక 25వ వార్డు టిడిపి నాయకులు ఆరుమల వెంకటేశ్వర్లు వారి తల్లి ఆరుమళ్ళ జయమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సోమవారం వారి గృహానికి చేరుకొని ఆమె భౌతిక దర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీటితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

## డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా మండలంలో మంగళవారం నిర్వహించే డీ వార్మింగ్ డేను విజయవంతం చేయాలని గండిపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శివకల్పన అన్నారు. సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయంలో ఉపాధ్యాయులు, వైద్యఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో ఏడాది నుంచి 19 ఏళ్లలోపు వారు 6.642 మందికి నులిపురుగుల మాత్రలు మింగించాలనేది లక్ష్యమన్నారు. ఇప్పటికే సిబ్బందికి విక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణం దేవలాలగడ్డకు చెందిన ఉప సర్పంచ్ షేక్ ముర్తు జాహుస్సేన్ సోదరుడు జన్నత హుస్సేన్ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సోమవారం మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అలాగే పట్టణంలోని పలువురు రాజకీయ పార్టీల నాయకులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## సమ్మెలో సహకార సంఘ ఉద్యోగులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూవ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సోమవారం నుంచి నిరవధిక సమ్మెలో భాగంగా ఉదయగిరి సొసైటీ కార్యాలయం మూసివేసి నోటీసులు అంటించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ.. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని గత కొన్ని నెలలుగా ఆందోళనలు చేపట్టినా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. జీవో నెంబర్ 36ను వెంటనే అమలుపర్చి 2019, 2024 ఆర్థిక సంవత్సరాల్లో పెండింగ్లో ఉన్న వేతన సవరణ చేపట్టాలన్నారు. సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగులందర్నీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించికపోతే అందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# రాజవోలు శివాలయంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామంలో వెలిసి ఉన్న ఎంతో మహిమాన్వితమైన శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. రాజవోలు గ్రామంలో తొమ్మిది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ఆలయంలో ప్రతి ఏడాది క్రమం తప్పకుండా పూజ కైవర్యాలు, కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. దేవస్థానం నిర్మిత ధర్మకర్తలైన చిట్టమూరు వెంకటరెడ్డి, సుగుణమ్మ దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి రోజు తెల్లవారుజాము నుండి ప్రత్యేక అర్చన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు సాయంత్రం ప్రత్యేక పూజ అమ్మవారి స్వామివారిల విగ్రహాలతో కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి దేవాలయం వద్ద చిట్టమూరు వెంకటరెడ్డి సారధ్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని భక్తులు భారీగా హాజరై స్వామివారిని అమ్మవారి కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోలాటం భక్తులను ఎంతో అలరించింది. తెల్లవారుజామున గ్రామంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం ఎంతో వైభవంగా నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నా చిరకాల కల ఎట్టకేలకు సాకారం

- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్నదే నా ఆకాంక్ష
- ఆమంచర్లలో 30ఎకరాలలో 7కోట్ల రూపాయల వ్యయంతో ? భారత్ సింధూర్ ఎంఎస్ఎంఈ పార్క్ పూర్తి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో భారత్ సింధూర్ ఎంఎస్ఎంఈ పార్క్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇన్‌ఛార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రూరల్ ప్రజల ఆకాంక్ష, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో భారత్ సింధూర్ ఎంఎస్ఎంఈ పార్క్ పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. అలాగే గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నెత్తినోరు బాదుకున్నా పట్టించుకున్న నాధుడు లేరని తెలిపారు. ఇదేపని ఆ నాటి గత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో చేయమని ఆ నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పదేపదే అడిగినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. గత అనేక సంవత్సరాలుగా ముఖ్యమంత్రి నుంచి మంత్రులు వరకు ఎవ్వరిదగ్గర తిరిగినా పని పూర్తికాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో భారత్ సింధూర్ ఎంఎస్ఎంఈ పార్క్ పూర్తయిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచలయ్య కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందించాలి : కేవీపీఎస్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** గంజాయి డ్రగ్స్ మాఫియా చేతిలో హత్యకు గురైన పెంచలయ్య కుటుంబానికి వెంటనే ఎక్స్ గ్రెషియా అందించాలి కేవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గత సంవత్సరం నవంబర్ నెల 28వ తేదీ గంజాయి డ్రగ్స్ మాఫియా చేతిలో కిరాతకంగా హత్యగావించబడ్డ రూరల్ నియోజకవర్గంలోని ఆర్‌డీటి కాలనీ కళాకారుడు పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా జేసీకి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు ప్రజా సంఘాల నాయకులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాల అమ్మకాలు, వినియోగాలకు వ్యతిరేకంగా నెల్లూరు ఆర్‌డిటి కాలనీలో ప్రజా కళాకారుడు కే.పెంచలయ్య ప్రజలను చైతన్య పరిచి స్థానిక ప్రజలు, పెద్దలు, పోలీసు అధికారుల సహకారంతో గంజాయి అమ్మకాలు జరుగకుండా చేయడంతో కక్షతో గంజాయి మాఫియా డాన్ అరవ కామాక్షి కుట్ర పన్ని కత్తులు, గొడ్డళ్ళతో దారుణంగా నరికి గత ఏడాది నవంబర్ నెల 28 తేదీన హత్య చేశారని కె.పెంచలయ్య నిరుపేద దళిత కుటుంబానికి చెందినవాడనీ, వీరిపై ఆధారపడి భార్య దుర్గ, ఇద్దరు కుమారులు కుమార్ దేవ్(9వ తరగతి), నిఖిల్ (5వ తరగతి) వున్నారని, అలాగే నేటి సమాజంలో తీవ్రమైన సమస్యగా వున్న గంజాయి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించి హత్య చేయబడిన కె.పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, కావున ఈ విషయమై పరిశీలించి పెంచలయ్య కుటుంబానికి 50లక్షలు ఎక్స్ గ్రేషియా, భార్య దుర్గకు ప్రభుత్వ ఉద్యోగం, కుమారుల చదువుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ముగ్గురికి ఒక్కొక్కరికి 2ఎకరాల చొప్పున సాగుభూమిని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.పెంచల నరసయ్య, ఎండి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో 'గంజం'కు ఆత్మీయ సన్మానం




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా పదాధికారిగా నియమితులైన బుచ్చిరెడ్డిపాలెం పట్టణానికి చెందిన గంజం పెంచల ప్రసాద్ కు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జనసేన అధ్యక్షులు దేపూరి మాధవ్ మాట్లాడుతూ.. సీనియర్ బిజెపి నాయకులు పెంచల ప్రసాద్‌కు ఓబీసీ మోర్చా తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్‌గా పదవి రావడం హర్ష నియమన్నారు. సామాన్య మధ్యతరగతి బీసీ వర్గానికి చెందిన వ్యక్తికి ఈ పదవి రావడం బీసీ వర్గాల్లో ఆనందం నింపిందన్నారు. జనసేన మండల అధ్యక్షులు, బుచ్చి సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యులు తుమ్మల ప్రసాద్ మాట్లాడుతూ.. పెంచల ప్రసాద్ ఒకే పార్టీలో సుమారు రెండు దశాబ్దాలకు పైగా ప్రయాణం సాగిస్తూ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం చేసిన కృషిని గుర్తించి బీజేపీ రాష్ట్ర అధినాయకత్వం ఈ బాధ్యతను అప్పగించడం అభినందనీయమన్నారు. అనంతరం పెంచల ప్రసాద్ మాట్లాడుతూ.. బుచ్చి మండల జనసేన అధ్యక్షులు మాధవరావు ఆహ్వానం మేరకు వారి కార్యాలయానికి రావడం జరిగిందని, తనకు జరిగిన ఈ సన్మానం కూటమినేతలలో ఉన్న ఆత్మీయతను తెలియజేస్తుందన్నారు. బలహీనవర్గాలను వర్గాలను కూటమి ప్రభుత్వానికి చేరువ చేసే దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, జనసేన నాయకులు పట్టపు అభిషేక్ ప్రసాద్, వవ్వేటి శేఖర్, గంజం సునీల్, మోక్షిత్, దయాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సీఎంను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** రక్తహీనత కలిగిన గర్భిణీల కొరకు ప్రభుత్వం సప్లై చేసే ఎఫ్‌సీఎం (ఫెజిక్ కార్బా కార్బాక్సీ మాల్టోజ్) ఇంజక్షన్ బుచ్చిరెడ్డిపాలెం ప్రాథమిక వైద్యశాలలో అందుబాటులో ఉందని వైద్యశాల మెడికల్ ఆఫీసర్ సోమవారం తెలిపారు. గతంలో రక్తహీనత కలిగిన గర్భిణీలకు ఐరన్ సుక్రోజ్ అనే ఇంజక్షన్ ఐదు డోసులు ఇచ్చేవారమని ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎఫ్‌సిఎం ఒక్క డోసు ఇస్తే సరిపోతుందన్నారు. ఈ అవకాశాన్ని ఏ మండలంలోని వారైనా సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. రక్తహీనత కలిగిన గర్భిణీల కొరకు ప్రభుత్వం సప్లై చేస్తున్న ఎఫ్‌సిఎం విలువ 1800 రూపాయలు నుండి 2వేల వరకు ఉంటుందన్నారు. దీనికి సంబంధించిన మిగతా వివరాలు ఆశాల ద్వారా తెలుసుకోవచ్చున్నారు.

# తిరుమలమ్మపాళెం భూసమస్యపై సోమిరెడ్డి భరోసా



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** తిరుమలమ్మపాళెం గ్రామానికి చెందిన పలువురు బాధితులు భూవివాదంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిను కలిసి సమస్యను వివరించారు. 1999 లో ఆయన మంత్రిగా ఉన్న సమయంలో గ్రామంలోని 150 పేద కుటుంబాలకు 70సెంట్ల చొప్పున భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ భూముల్లో కొందరు భూస్వాములు ప్రవేశించి సుమారు 25 ఎకరాలపై వివాదం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రెవెన్యూ అధికారులను పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. త్వరలోనే నెల్లూరులో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పేదల హక్కులను కాపాడటంలో ఎప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు. అదే సందర్భంగా తిరుమలమ్మపాళెం ప్రజల చిరకాల స్వప్నమైన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంపై కూడా స్పందించారు. 2018లోనే నిధులు సమకూర్చి శంకుస్థాపన చేశామని, అయితే అనంతరం పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న కాంట్రాక్టర్లను బెదిరించి పనులు నిలిపివేశారని ఆరోపించారు. దేగపూడి–బండేపల్లి కాలువతోపాటు సోమశిల దక్షిణ కాలువ, 18ఆర్ కాలువల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

# రంజాన్ ఉపవాస క్యాలెండర్ ఆవిష్కరణ




**కావలి, మేజర్‌న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రంజాన్ ఉపవాస క్యాలెండర్‌ను, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తమ నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ మాసం భక్తి, సహనం, త్యాగానికి ప్రతీక అని తెలిపారు. ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులు ఆరోగ్యంతో, శాంతితో ఈ పవిత్ర మాసాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, మైనారిటీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఢిల్లీకి చేరుకున్న.. మాజీ మేయర్ స్రవంతి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి సోమవారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు. గిరిజనులకు జరుగుతున్నా అన్యాయాన్ని కేంద్ర పెద్దలతోపాటు, కేంద్ర గిరిజన నేతలను కలిసి వారికి వివరించే ప్రయత్నం చేయనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై కుట్రపూరితంగా వ్యవహరించిన తీరును వారికి వివరించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలిపి ఎన్నికల కమిషన్ గిరిజనులకు చేస్తున్న అన్యాయాన్ని వివరించనున్నారు. గత 16 రోజులుగా గిరిజన సంఘాల ఐక్యవేదిక చేపట్టిన రిలే నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షపై కేంద్ర పెద్దలకు తెలపనున్నారు. అవసరమైతే పార్లమెంట్ ఎదుట మాజీ మేయర్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎడ్లబండి ఎటువాయెనో..



● 90శాతం మంది కిడ్స్‌కు అదో మధుర జ్ఞాపకం ● వ్యవసాయ కుటుంబాల్లో ఎడ్ల బండిదే 'కీ' రోల్ ● అప్పటి రోజుల్లో ఊర్లకు.. జాతర్లకు వెళ్లాలంటే అదే ప్రయాణ సాధనం ● మోడల్ వాహనాల హవాతో.. కనుమరుగైన ఎడ్లబండి

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** చలికాలం ముగిసి.. ఎండాకాలంలో అడుగు పెడుతున్న సందర్భమంటేనే.. మదిలో పాత తరం రోజులు నాటి తీపి అనుభూతులతో కూడిన జ్ఞాపకాలు ఎన్నో సుడులు తిరుగుతూ ఉంటాయి. వ్యాపారం, వాణిజ్య, ఉద్యోగ, ఇతర అనేక రంగాల నిమిత్తం దేశ విదేశాల్లోనూ, రాష్ట్రం మహా నగరాలు పట్టణాల్లో స్థిరపడిన ఆనాటి కాలానికి చెందిన గ్రామీణుల్లో సైతం నేటికీ పల్లె సిమల్లో హాయిగా ఎడ్లబండ్లపై సవారి చేసిన ఆలోచనలు, భావోద్వేగాలు చాలావరకు అల్లుకుపోయి ఉండడంతో మనసంతా తాము పురుడు పోసుకున్న మారుమూల గ్రామాల చుట్టూనే అల్లుకుపోయి అనుక్షణం జ్ఞాపకాలతో మెదులాడుతూ ఉంటాయి. చిన్న వయసులో ఆడిన చిలిపి ఆటలు, చేసిన పసిప్రాయపు చేష్టలు, అల్లర్లు, పంట పొలాలు చుట్టూ సరదాగా గంతులు వేస్తూ చేసిన విన్యాసాలు, తల్లిదండ్రులు, స్నేహితులతో కలిసి గడిపిన మధుర క్షణాల్లో ఎడ్లబండ్లపై సవారి చేసిన తీపి జ్ఞాపకాలు తాలూకు స్మృతులు నిద్రపోతున్న గత అనుభవాల



రూపంలో నేటికీ తట్టి లేపుతుంటాయి. అలాంటి అందమైన, అరుదైన జ్ఞాపకాల్లో ఎడ్లబండి యాది కూడా ఒకటిగా చెప్పవచ్చు. వాస్తవంగా చెప్పా లంటే ఒకప్పుడిది పల్లె రైతుల బ్రతుకు బండిగా ఎడ్లబండి ముఖ్య ప్రయాణ సాధనంగా చరిత్ర సృష్టించింది. అలాంటి ఘన కీర్తితో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న ఎడ్ల బండి నేటి ఆవశ్యకతలో ఎక్కడో ఒకచోట తప్ప, పదులు, వందల సంఖ్యలో కనిపించే పరిస్థితులు గగనంగా మారడం గమనార్హం. నేటి ఆవశ్యకతలో మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక టెక్నాలజీ దినదినాభివృద్ధి చెందుతుండటంతో యంత్రాల హవా విపరీతంగా అందుబాటులోకి వస్తుండడంతో కనుమరుగవుతున్న ఎడ్లబండ్ల స్థానాన్ని ట్రాక్టర్లు చేస్తున్నాయి.

పండుగలు పబ్బాలు సెలవులకో పట్టణ ప్రాంతాల నుంచి పల్లెటూర్లకు వెళ్లినప్పుడు ఇంటి పెరట్లోనో, స్టోర్ రూముల్లోనో, పొలాల వద్దనున్న కొట్టాముల్లోనో, మనుగడ కోల్పోయి మరుగునపడి శిథిలావస్థలో ఉన్న అలనాటి బండి చక్రాలు, శిలలు ఇరుసు కందెన కుండలు, మంకెన బద్దలు నేటికీ దర్శనమిస్తుంటాయి. వీటిని చూసిన ఆనాటి తరంవారు తాము గడిపిన పాత రోజు లు గుర్తుకు తెచ్చుకొని ఎంతో ఉద్వేగానికి ఎమోషనల్ గురవుతుంటారు. పల్లెటూర్లలో ఇప్పటికీ రైతుల ఇళ్ల వద్దనో, పొలాల వద్దనో ఏదో ఒక మూలన ఎడ్ల బండి తాలూకు ఏదో ఒక గుర్తు చిహ్నం నేటికీ కనిపిస్తూనే ఉంటాయి. వాటిని చూసిన పాత తరం నాటి వారికి చిన్న వయసులో తాము ఎడ్లబండ్ల పై సరదాగా ఎక్కి చెక్కెర్లు కొట్టిన తీపి స్మృతులను నెమరువేసుకుంటూ ఒకింత ఉద్వేగంతో ఈనాటి తరానికి చెందిన మనుమలు, మనుమరాళ్లు, ఇతర బంధుమిత్రులతో తమ అనుభవాలను పంచుకుంటుంటారు. ముఖ్యంగా అప్పటి రోజుల్లో వేసవి సీజన్ వచ్చిందంటే ఎడ్లబండ్లకు విపరీతమైన డిమాండ్ ఉండేది. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. రాబోయే వానాకాల సీజన్లో పంటల సాగు నిమిత్తం పొలాల వద్దనో, ఇంటివద్దనో, ఊరి చివర చెట్లకిందనో, వేసి ఉన్న పెద్దదిబ్బల నుంచి తయారైన సేంద్రియ ఎరువులను ఎక్కువగా వాడేవారు కాబట్టి కల్తీలేని ధాన్యపు గింజలు, కూరగాయలు అధికంగా దిగుబడి అయ్యేవి. కాబట్టి పొలాల్లో చల్లేందుకు ఎడ్లబండ్లకు జల్లలు కట్టి తీసుకెళ్లడం జరిగేది.

## అటవీ కలపను తీసుకురావడంలో ఎడ్లబండ్ల పాత్ర

అటవీ ప్రాంతంలో ఎండిన వంట చెరకు తీసుకురావడంలో ఎడ్లబండ్ల పాత్ర అత్యంత కీలకంగా ఉండేదని చెప్పవచ్చు. ఇప్పటిలాగ, ఆరోజుల్లో గ్యాస్ సిలిండర్లు, స్టవ్‌లు అందుబాటులోకి రాకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి వ్యవసాయ రైతు కుటుంబంలో ఎడ్లబండి ఉండేది కాబట్టి ఊరిజనాలు అడవి నుంచి ఎండిన కలపను (వంట చెరకు)ఎడ్ల బండిలో తీసుకొచ్చి ఉపయోగించే వారు. అడవి కట్టెల కోసం తాతయ్యలు, తల్లిదండ్రులు, చుట్టుప్రక్కల వాళ్లు సద్ది అన్నం, మట్టి ముంతలతో నీరు తీసుకొని అడవి కట్టెల కోసం ఎడ్లబండ్లు కట్టి వెళ్ళేటప్పుడు, వారి వెంట పిల్లలు కూడా ఎంతో ఉత్సాహంగా వెళ్లేవారు. పెద్దవాళ్ళు కట్టెలు సేకరించే పనిలో నిమగ్నమై ఉంటే, పిల్లలు మాత్రం బండిలో కూర్చొని మోదుగ ఆకుల్లో అన్నం కలుపుకొని ఆస్వాదిస్తూ తిన్న మధుర జ్ఞాపకాలు, నేటికీ పదిలంగా ఉన్నాయని ఆ కాలానికి చెందిన వృద్ధులు చెబుతుంటారు.

## జాతర్లకు ఎడ్లబండ్లలోనే..

దేశానికిపట్టు కొమ్మాల్లాంటి పల్లెసిమల్లో పూర్వపు రోజుల్లో సంతోషంగా జరుపుకునే జాతర్లు, తిరునాళ్లకు వెళ్లేందుకు ఎడ్లబండ్లనే ఉపయోగించే వారు. పంటల సీజన్లో నాగళ్ళు, ఎరువుల బస్తాలు, తరలించడంలోనూ, అలాగే పండించిన పంటతాలూకు దాన్యం దిగుబడులను ఇంటికి తేవడానికిఅలాగే చుట్టుప్రక్కల జరిగే జాతర్లు, తిరునాళ్ళు, రకరకాల ఉత్సవాలను కన్నులారా వీక్షించేందుకు సైతం పుట్టో కుటుంబమంతా కలిసివేళ్ళే అతి ముఖ్యమైన ప్రయాణసాధనం ఎడ్లబండే నని చెప్పవచ్చు. అందుకే ఎడ్లబండ్లను రంగురంగుల కాగితాలతో ప్రత్యేకంగా అలంకరించి ఎండ వేడి తగలకుండా తట్టు సంచులతోనో, బొంతలతోనూ దేరాలుగా కట్టి, ఎడ్ల మెడలో గంటలు కట్టి కుటుంబమంతా కలిసి బయలుదేరిన ఆనాటి మధురమైన రోజులు, మరచిపోదామన్నా, మరపు రావడం లేదంటూ అప్పటి కాలానికి చెందిన పెద్దలు తమ తీపి అనుభవాలను గుర్తు చేసుకుంటూ చెబుతుండడం విశేషం.

---

# సమస్యలపై తహసిల్దార్ స్వప్నకు బీజేపీ నాయకులు వినతి

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ముత్తుకూరు మండల తహసిల్దార్ స్వప్నకు సమస్యల వారధి కార్యక్రమంలో భాగంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల సమస్యలను పరిష్కరించే విధంగా దారి చూపాలన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ కన్వీనర్, మండల నీటి పారుదల సంఘ అధ్యక్షులు కాకుటూరు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. మండలంలో దోమల బెడద ఎక్కువగా ఉందని, వీటి కారణంగా ప్రజలు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని వెంటనే అధికారులు స్పందించి దోమలకు తగు నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ముత్తుకూరు ప్రధాన రహదారి ఆక్రమణకు గురవుతుందని అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని రహదారి ఇరువైపులా ఉండే మురికి నీటి కాలువలపై దుకాణాలు తొలగించి మురికి నీటి కాలువకు రెండు అడుగుల అవతల మాత్రమే దుకాణాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. భారీ వాహనాల రద్దీ పెరిగిపోవడం చిన్న వాహన దారులు ప్రమాదాలుకు గురి అవ్వడం



జరుగుతుంది అన్నారు. ప్రమాదాల నుండి ప్రాణాల రక్షించడం మా బాధ్యత అంటూ వర్గం వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు చేపట్టకపోతే బిజెపి ఆధ్వర్యంలో సమస్యలపై ఉద్యమం చేపడుతామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సంపత్, ఈపూరు శివయ్య, అశోక్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో రేషన్ బియ్యం అందించడం లేదు

**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న కొన్ని నిత్యవసర సరుకులు సక్రమంగా అందించడం లేదని, 5వ తేదీనే ప్రజలకు సరుకులు అయిపోయినవి అని చెప్పడం దురదృష్ట కరమని బీజేపీ నాయకులు కంచర్ల మురళీ



కృష్ణ నాయుడు తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్డిఓకి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్రమోడీ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి పదంలో నడుస్తున్న సమయంలో కొంతమంది అధికారులు తమ అలసత్వం వలన నియోజకవర్గంలో ముఖ్యంగా కావలి పట్టణంలో పేద ప్రజలకు అందించ వలసిన రేషన్ సరుకులు ప్రతినెల 5వ తేదీన నాటికి అయిపోయాయని చెప్పడం చాలా దురదృష్టకరమని ప్రతి రేషన్ షాపు కనీసం పది దినాలు నెలలో 20 రోజులు పని చేసేలా చర్యలు తీసుకోవాలని, బినామీలుగా రేషన్ షాపులు నడుపుతూ పేద ప్రజలను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతున్న రేషన్ డీలర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కావలి అక్రమ రేషన్ బియ్యానికి అడ్డాగా మారడం దురదృష్టకరమని తెలిపారు. అలాగే అధికారులకు పలుమార్లు విన్నవించినా వారు పట్టించుకోవడంలేదని కావలి ఆర్డిఓ ఎస్.వంశీకృష్ణ కలిసి రేషన్ సరఫరా చర్చించామని తెలిపారు. ముఖ్యంగా రేషన్ డీలర్లు ఒక సమయం అనేది లేకుండా ఇష్టారాజ్యంగా షాపులు తీస్తూ మూసివేస్తూ జరుగుతుందని, కనీసం ఈ షాపు పలాని సమయానికి ఉంటుందని సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని, ఈ మాయాజాలం నుండి పేదప్రజలను కాపాడాలని వారికి సక్రమంగా రేషన్ అందేలా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేషన్ డీలర్లపై కేసులు పెట్టి లైసెన్సును రద్దు చేయాలని వారు తెలిపారు. సివిల్ సప్లై రేషన్ డీలర్ల మీద పర్యవేక్షణ ఉంటే ఇలాంటివి జరగవని ఇకనైనా రేషన్ డీలర్లు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర పంపిణీ సక్రమంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు : కమిషనర్ నందన్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ వై.ఓ. నందన్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు సుమారుగా 300కోట్లకు పైగా బకాయిలుగా ఉన్న ఆస్తి పన్ను, తాగునీటి కుళాయి పన్ను, ఖాళీ స్థలం పలు పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించి నగర వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి లైన సెంట్రల్ లైటింగ్, డ్రైన్స్, రోడ్లు, పెయింటింగ్ తదితర పనులలో భాగస్వాములు కావాలని, నిర్దేశించిన సమయంలోపు



పన్నులను చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ఈ సందర్భంగా సూచించారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన మొండి బకాయిదారులను గుర్తించి కోర్టు వారి సహకారంతో లోక్ అదాలత్ ద్వారా ఇప్పటికే రెండు సార్లు కోర్టు నోటీసులను అందజేశామని నోటీసులు అందుకున్న బకాయిదారులు కొంతమంది బకాయిలు చెల్లించారని కానీ ఇంకా కొంత మంది బకాయిదారులు నగరపాలక సంస్థ కు చెల్లించవలసిన బకాయిలు ఇప్పటికీ చెల్లించక కాలయాపన చేయుచున్న మొండి బకాయి దారులపై రెవెన్యూ రికవరీ యాక్టును ప్రయోగించి వారి నుంచి పూర్తిస్థాయిలో పన్నులను వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోబోతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

# ఆత్మకూరు 'పుర'ఎన్నికలపై చర్చోపచర్చలు ఆరంభం

▶ రిజర్వేషన్లపై ఉత్కంఠభరిత యోచనలు ▶ ఉవ్విళ్ళూరుతున్న అధికారనేతలు ▶ మార్చి9న నోటిఫికేషన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల కమీషన్ పురపాలకసంఘాల ఎన్నికలకు అన్నింటిని సిద్ధం చేయాలని, మార్చి9న నోటిఫికేషన్ జారీచేస్తామని, ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని పేర్కొనడంతో ఆత్మకూరులో మున్సిపల్ ఎన్నికల చర్చలు జోరందుకుంటున్నాయి. ఆత్మకూరు మున్సిపాలిటీ ఏర్పడ్డాక ఇప్పటికి రెండుదపాలు ఎన్నికలు జరుగగా ఆరెండు దపాలు గిరిజనులకే చైర్మెన్ పదవి రిజర్వు అయింది. ఈదపా రొటేషన్ విధానంలో ఏ రిజిర్వేషన్‌కు వస్తుంది, జనరల్ అవుతుందా అనే చర్చలు ఊపందుకుంటున్నాయి. చైర్మెన్ పదవిని ఆశిస్తున్న నాయకులు వార్డుల వారీగా రిజర్వేషన్లు, ఆయా వార్డుల్లో అభ్యర్థులు తదితరాల గురించి సమాలోచనలు జరుపుతున్నారు. అధికారపార్టీలో నేతలు ఈఎన్నికల్లో అవకాశం పొందాలని ఉవ్విళ్ళూరుతున్నారు. ప్రతిపక్ష వైసిపి కూడా రిజర్వేషన్లు వెల్లడయ్యాక పోటీచేయాలా వద్దా, గట్టిపోటీ ఇవ్వాలా వద్దా అనే మీమాంసలో ఉంది. ఈదపా చైర్మెన్ పదవి జనరల్ అయితే అధికార తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు అభ్యర్థిగా ఉంటారన్న ప్రచారం సాగుతుండగా బిసి అయితే ఎవరు, మహిళ అయితే ఎవరు, ఎస్‌సి అయితే ఎవరు అభ్యర్థి అనేదికూడా చర్చనీయాంశంగా ఉంది. వైసిపి చైర్మెన్ పదవి బిసికి రిజర్వు అయితే ఆపార్టీలోని వైద్యుడు, జనరల్ అయితే మరో వైద్యుడు అభ్యర్థిగా ఉండగలరన్న ప్రచారం సాగుతోంది. ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారపార్టీ తరపున ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారని, ఆయన ఆశీస్సులు ఎవరికి ఉండగలవో అనేది చర్చనీయాంశంగా ఉంది. మున్సిపాలిటీలో 23 వార్డులుండగా ఆయా వార్డుల రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయే అంశంపై ఆశావహులు ఉత్కంఠతగా ఎదురు చూస్తున్నారు. ప్రతివార్డులో అధికారటిడిపి నుండి ఆశావహులు అధికంగానే కన్పిస్తున్నారు. కాగా వైసిపినుండి కౌన్సిలర్లుగా గతంలో గెలిచి ఎన్నికల సమయంలో టిడిపిలోకి వచ్చిన వారికి ఈదపా టిక్కెట్ లభిస్తుందా, లేక గత ఎన్నికల్లో టిడిపి తరపున పోటీచేసి ఓటమి చెందిన వారికి అవకాశం ఉంటుందా అనేది కూడా టడిపి శ్రేణుల్లోనే చర్చనీయాంశంగా ఉంది. ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికల్లో బలాబలాలు మారాయి. గత ఎన్నికల్లో 23వార్డులకు గాను రెండుచోట్ల టిడిపి నేతలు షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడుకౌన్సిలర్లుగా, రెండువార్డుల్లో దిల్షాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు ఇండిపెండెంట్లు గెలవగా మిగతా 19మంది వైసిపి నేతలు గెలిచారు. అప్పట్లో వైసిపికి చెందిన గిరిజన మహిళా కౌన్సిలర్ గోపారం వెంకటరమణమ్మ చైర్‌పర్సన్‌గా, వైసిపికి చెందిన కౌన్సిలర్లు షేక్ సర్దార్, డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డిలు వైస్‌చైర్మెన్లుగా ఎన్నికయ్యారు. ఆపార్టీకి చెందిన వైసిపి కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి అనతికాలంలోనే ఆపార్టీపై తిరుగబాటుబావుటా ఎగురవేసి రెబల్‌గా కొనసాగుతుండేవారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, తెలుగుదేశం తరపున సీనియర్‌నేత ఆనం రామనారాయణరెడ్డి టిడిపి అభ్యర్థిగా పోటీచేయడం తెల్సిందే. ఎన్నికలసమయంలో ఇండిపెండెంట్ కౌన్సిలర్ దగ్గుమాటి శివకోటారెడ్డి, వైసిపి రెబల్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైరపర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, వైసిపి కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు తెలుగుదేశంలో చేరారు. ఇక్కడ ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి పదవి చేపట్టారు. అనంతరం వైసిపి కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, పొడమేకల పెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషాలు తెలుగుదేశంలో చేరారు. 12వవార్డు వైసిపి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. మరో కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధిక కూడా తెలుగుదేశంకు చేరువయ్యారు. కాగా వైసిపి పక్షాన కొండా స్వరూపారాణి, తుమ్మల త్రివేణి, నోటి విజయజ్యోతి, కోడూరు కౌల్యమ్మ, టి.తిరుపతమ్మ, చెరుకూరు కామాక్షయ్య నాయుడు, గుడి సంధ్య, సయ్యద్ నౌషాద్‌బేగమ్, డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఇండిపెండెంట్ దిల్షాద్‌బేగమ్‌లు ఉన్నారు. ఇరుపార్టీల్లో కౌన్సిలర్లుగా ఉన్న వారు పలువురు మళ్ళీ పోటీచేయాలన్న ఆశావహులుగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన వారిలో కూడా పలువురు ఈదపా అధికారపార్టీ తరపున పోటీచేసి మున్సిపాలిటీలో అడుగుపెట్టాలని ఉవ్విళ్ళూరుతున్నారు. కాగా కూటమి ఒడంబడికలో భాగంగా జనసేనకు, బిజెపికి దామాషా ప్రకారం సీట్లు కేటాయించాల్సి ఉంటుంది. అయితే రిజర్వేషన్లు వెల్లడైతే ఆశావహుల ప్రాంతాల్లో పోటీకి అవకాశం ఉంటుందా లేదా అనే వెల్లడి కాగలదని, ఆ రిజర్వేషన్లు ఎన్నటికి వెల్లడవుతాయా అని ఆశగా ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. మొత్తంమీద ఈనెలఖరుకు ఆత్మకూరు మున్సిపల్ రాజకీయం ఓ కొలిక్కివచ్చేలా ఉంది. అప్పటిదాకా ఈ ఉత్కంఠత కొనసాగాల్సిందే.



# గిరిజన వధూవరులకు ఆర్థికసాయం

● పట్టువస్త్రాల పంపిణీ ● 'కంచి'కి సర్వజనాభినందనలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మేదరవీధిఎస్టీకాలనీలో నూతనంగా వివాహం చేసుకోనున్న వధూవరులకు నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి 10116 రూపాయల నగదు, నూతన పట్టు వస్త్రాలను బహూకరించారు. పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులో నిత్యాన్నదానం, మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం, విద్యలో ప్రతిభ చూపినవారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తుండడంతోపాటు కైలాసరథం, శీతలశవపేటికలను కూడా సమాజానికి అందజేశారు. తమ ట్రస్ట్ ద్వారా నిరంతర సామాజికసేవా కార్యక్రమాలను అపారంగా చేస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి నూతనంగా వివాహం చేసుకోనున్న గిరిజన వధూవరులకు 10116రూపాయల నగదు, నూతన పట్టు వస్త్రాలను కూడా అందించే కార్యక్రమాన్ని కూడా ఇటీవల ప్రారంభించారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని మేదరవీధిప్రాంత గిరిజనకాలనీలో వివాహం చేసుకోనున్న వధూవరులకు పరమేశ్వరరెడ్డి నగదును, వస్త్రాలను పంపిణీ చేశారు. ఆయన చేస్తున్న సేవలను అక్కడ పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధులు అత్యంతగా కొనియాడారు. ఆయన సేవానిరతిని, దాతృత్వాన్ని, మానవతానైజాన్ని వారంతా కొనియాడారు. ప్రతినిత్యం ఏడెనిమిదివందల మందికి రుచికరమైన, నాణ్యమైన భోజనం అందిస్తుండడంతోపాటు అనేక సామాజిక సేవాకార్యక్రమాలను తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం పేదవర్గాలకు అత్యంత ప్రయోజనకరంగా, ఆసరాగా ఉందని వారు పేర్కొంటూ ఆయన చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కంచి అందిస్తున్న సేవలు అన్నివర్గాలకు అందుతున్నాయని వారు పేర్కొన్నారు. నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. దైవసంకల్పంతో తనవంతుగా సమాజానికి సేవలందిస్తున్నానని, అందరి సహకారంతో తాను ఓ యజ్ఞంలాగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని, ఈసేవలు తనెంతగానో సంతృప్తి ఇస్తున్నాయని పేర్కొన్నారు. నూతన గిరిజనవధూవరులకు తనవంతుగా ఆర్థికసాయమందించడం మరింత తృప్తినిస్తుందన్నారు. సమాజంలో ఎవరుకూడా బాల్యవివాహాలు చేసుకోరాదని, ఎవరూ ప్రోత్సహించరాదని ఆయన కోరారు. ఇబ్బందుల్లో, ఆపదలో ఉన్న పేదవర్గాలకు తనవంతుగా సాయమందిస్తూనే ఉంటానని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కౌన్సిలర్ గంధళ్ళ వేణు, గిరిజన మహిళాప్రతినిధులు కొమరగిరి రమణమ్మ, మల్లిక ఇందిరమ్మలు మాట్లాడుతూ.. తమ గిరిజనులను ఆదుకుంటున్న దాత కంచిపరమేశ్వరరెడ్డిని మరువజాలమని, ఆజన్మాంతం రుణపడిఉంటామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కంచి పరమేశ్వరరెడ్డితోపాటు బిజెపి సీనియర్ నాయకుడు, ఏఎంసి మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్ర ప్రసాద్‌రెడ్డి, అచ్చోలు నరశింహారెడ్డి, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు ఎస్.వి.రమణయ్య, సోమవరపు సుబ్బరాయుడు, వెలిశెట్టి నారాయణరావు, ఏ.గోవిందరెడ్డి, కలిశెట్టి రవీంద్రకుమార్, కొల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## బైకును ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్ర గాయాలు

**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ద్విచక్రం వాహనంపై వెళుతున్న వ్యక్తిని వెనుక వైపు నుండి కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రామపురం 565 జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొండాపురం మండలం ఎర్రబల్లి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి సూర్యనారాయణ ప్రకాశం జిల్లా పామూరు మండలానికి వివిధ పనులు నిమిత్తం వచ్చి తిరుగు ప్రయాణంగా వింజమూరుకి వెళుతుండగా పామూరు నుంచి ఆత్మకూరు వేగంగా వెళుతున్న కారు బైక్‌ను ఢీ కొట్టింది. బైక్‌పై ప్రయాణిస్తున్న సూర్యనారాయణకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది పామూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ ఎం.రఘునాథ్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలను చేస్తున్నారు.



## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

● వినియోగదారులు గమనించి.. సహకరించాలి
● టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీధర్

**నెల్లూరు/వేదాయపాలెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ.. నెల్లూరు టౌన్ విద్యుత్ ఆపరేషన్ డివిజన్ పరిధిలోని మూలపేటలో ఉన్న మూలస్థానేశ్వర స్వామి రథోత్సవం జరుగుతున్నందున మంగళవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు 11 కె.వి. రామయ్య బడి ఫీడర్.. అదేవిధంగా 11 కె.వి. రాజా వారి ఫీడర్ నందు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని, అందువల్ల మూలపేట, రాజావారి వీధి ,పల్లె మిట్ట, చెముండి వారి తోట, శివాలయం టెంపుల్ పరిసర ప్రాంతాలు, కొండదిబ్బ, బ్రాహ్మణ వీధి, శాంతినగర్ నందు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్పును సహృదయులైన విద్యుత్ వినియోగదారులు గమనించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని, అత్యవసర విభాగం వారు ముందస్తుగా తగిన జాగ్రత్తలతో ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## పట్టణంలో కొత్త రకం మోసం

▶ కేటుగాళ్ళున్నారు.. వ్యాపారస్తులు జాగ్రత్త

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కొంతమంది వ్యక్తులు ప్రొవిజన్ స్టోర్స్, ట్రేడర్స్ షాపులనే టార్గెట్ చేస్తూ మోసాలు చేస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. కావలి పట్టణంలోని కొంతమంది వ్యక్తులు ప్రొవిజన్ షాప్‌కి వెళ్లడం ఈరోజు మా ఇంట్లో ఫంక్షన్ ఉంది సరుకులు కావాలని చెప్పి అధిక మొత్తంలో ప్రొవిజన్ సామాను తీసుకున్న తర్వాత వారు ఫోన్ పే చేస్తాము నెంబర్ పెట్టండి అని చెప్పినప్పుడు వారు ఆ నెంబర్‌కి ఫోన్ పే కొట్టేటప్పుడు అది ఫోన్ పే వెళ్ళకుండా ఏదో సమస్య లోపం ఉంది అని చెప్పి మరల కొడతానని సామాన్లు తీసుకెళ్లడం ఇది ఒక రకమైన మోసం. అలాగే ఫోన్ పే కొట్టాను వచ్చింది చూసుకోండి అని చెప్పడం, ఇంకొక రకమైన మోసంలో ఈ కేటుగాళ్లు వ్యాపారస్తుల్ని మోసం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ప్రకాశం జిల్లాలో కావలి పట్టణంలో కూడా అక్కడక్కడ ఇటువంటి మోసాలకు కొంతమంది గురైనట్లు సమాచారం. చాతిచక్యంగా వారి మోసాన్ని పసి గట్టి తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. కాబట్టి వ్యాపారస్తులు మీ దగ్గరికి కొనుగోలుకు వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని అలాగే సీసీ కెమెరాలు అలర్ట్ లో ఉండే విధంగా చూసుకోవాలని, కావలి పట్టణ ఈ విధంగా మోసానికి గురైన కొంతమంది పట్టణ వ్యాపారస్తులు కోరుచున్నారు.

# మెగాజాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## 30కంపెనీల్లో 2వేల ఖాళీలు : ఆత్మకూరు ఆర్డీఓ పావని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఈనెల 19వ తేదీన మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నామని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. స్థానిక ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజి ప్రాంగణంలో ఈ ఎంపికలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 19వతేదీ ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఎంపికలు జరుగుతాయని ఆమె తెలిపారు. 30కంపెనీల వారు ఈమెగా జాబ్‌మేళాలో పాల్గొని అర్హులైనవారిని ఉద్యోగాలకు ఎంపికచేసుకుంటారని ఆమె వివరించారు. వివిద ప్రధానమైన 30కంపెనీల్లో 2వేల ఉద్యోగాలు ఖాళీలున్నాయన్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, పాలిటెక్నికట్, బి.టెక్ తదితర విద్యార్హతలు కలిగిన నిరుద్యోగులకు బృహత్తర అవకాశమని ఆమె తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగయువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో పావని కోరారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలు, విద్యార్హతలతో నైపుణ్యం. ఏపి.గవ్.ఇన్ అనే పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని ఆర్డీవో పావని పేర్కొన్నారు. కంపెనీల వారే తమ ముంగిటకు వచ్చి ఉద్యోగాలకు ఎంపికచేసుకుంటున్నందున ఈ మహత్తర అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, తమ భవిష్యత్తుకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని పావని పేర్కొన్నారు. అన్నివిద్యాసంస్థల వారు కూడా ఈవిషయమై శ్రద్ధ తీసుకొని తమకు చెందిన నిరుద్యోగులను ఈమెగా జాబ్‌మేళాకు హజరయ్యేలా చూడాలని ఆర్డీవో కోరారు. జాబ్‌మేళాకు హాజరయ్యే యువతీయువకులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులతో రావాలని ఆమె సూచించారు.

# నంద్యాల గ్రామ్-776 శనగ రకంపై క్షేత్ర దినోత్సవ కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు వారు వింజామూరు మండలంలోని గుండెమడకల గ్రామంలో రైతులకు నూతన నంద్యాల గ్రామ్-776 శనగ రకాన్ని ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సమన్వయకర్త డా. జి.లలిత శివ జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నంద్యాల గ్రామ్-776 రకం లక్షణాలు, అధిక దిగుబడి సామర్థ్యం, వ్యాధి నిరోధకత, శాస్త్రీయ సాగు విధానాలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించగా, ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి రైతులు నిపుణులతో పరస్పర చర్చలు జరిపారు. నంద్యాల గ్రామ్ 776 (ఎన్‌బిఈజి 776) శనగ రకం 2022 సంవత్సరంలో విడుదలైంది. 2022లో విడుదలైన ఈ రకం 95-105 రోజుల్లో కోతకు వస్తూ, వర్షాధార పరిస్థితుల్లో ఎకరానికి 7-8 క్వింటాళ్లు, ఒకటి లేదా రెండు నీటి తడులు అందించినపుడు 10-12 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు. 100 గింజల బరువు 25 గ్రాములు ఉండటం, మొక్కలు సాధారణంగా 45-50 సెం.మీ. ఎత్తు పెరగడం (ప్రదర్శనలో 59.2 సెం.మీ.), నేల నుంచి మొదటి కాయ 33.3 సెం.మీ. ఎత్తులో ఏర్పడటం వల్ల ఈ రకం నేరుగా యంత్ర కోతకు అనువుగా ఉంటుంది. జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు 8500 ఎకరాల్లో శనగ సాగు జరుగుతుండగా, ఎక్కువ మంది రైతులు 1999లో విడుదలైన జెజి-11 రకాన్ని సాగు చేస్తున్నారు. గుండెమడకల గ్రామ రైతు చీమల వెంకటేశ్వర్లురెడ్డి పొలంలో నిర్వహించిన ప్రదర్శనలో జెజి-11 రకం ఎకరానికి 6.0 క్వింటాళ్లు దిగుబడి ఇవ్వగా, నంద్యాల గ్రామ్-776 రకం 8.0 క్వింటాళ్లు దిగుబడి వచ్చిందని తెలిపారు కొత్త రకంలో అనేక కాయల్లో రెండు గింజలు ఉన్నట్లు రైతులు తెలిపారు. ప్రదర్శనలో జెజి-11 రకంలో 13 కొమ్మలు, 48 కాయలు, 100 గింజల బరువు 22 గ్రాములు ఉండగా, నంద్యాల గ్రామ్-776 రకంలో 14 కొమ్మలు, 55 కాయలు, 100 గింజల బరువు 25 గ్రాములు నమోదయ్యాయి. నంద్యాల గ్రామ్-776 రకం సాగుతో దిగుబడిలో 1-2 క్వింటాళ్లు అధికంగా లభించడంతో పాటు, ఎకరానికి సుమారు 2,500 వరకు కోత వ్యయం తగ్గి, 8,000 నుంచి 13,500 వరకు నికర లాభం పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎ.వాసు, ఏఈఓ జి. మనోహర్, కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు సేద్య విభాగ శాస్త్రవేత్త డా. కె.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ రైతులు ఈ కొత్త రకం లాభదాయకమని అభిప్రాయపడి, రాబోయే సీజన్లలో విస్తృతంగా సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతులున్నారు.

# చేనేతల డిమాండ్ల సాధనకై 'చలో మంగళగిరి, చేనేత గర్జన'



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఫిబ్రవరి 22వ తేదీ మంగళగిరి నందు రాష్ట్రవ్యాప్త చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల, ఆధ్వర్యంలో జరగబోయే చేనేత గర్జన మహా సభను జయప్రదం చేయాలని సోమవారం రూరల్ నియోజకవర్గం నారాయణరెడ్డి పేట గ్రామంలో రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు, కటికాల వెంకటేశ్వర్లు, పముజుల శంకరయ్య, పముజుల హరి, చేనేత పెద్దలు, చింత గింజల సుబ్రహ్మణ్యం జానపాటి రామసుబ్బయ్య, కోడిపల్లి రాజా, నారాయణ రెడ్డి పేట గ్రామ చేనేత పెద్దలు మదిర దయాకర్, సీతా సుధాకర్, పడవల వెంకట శేషయ్య, పముజుల చంద్రయ్య సభను జయప్రద చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయోద్యమశీలో ప్రముఖ పాత్ర వహించి యావత్సమాజానికి వస్త్రాలంకరణ సంస్కృతి, నాగరికతకు, ఎంతగానో దోహదపడిన కళాత్మకమైన చేనేత వృత్తి, ఈరోజు బహుధారుణమైన పరిస్థితుల్లో ఉందని, ఈ దుస్థితికి అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ గత 78 సంవత్సరాలుగా పరిపాలించిన వివిధ ప్రభుత్వాలు అనుసరించిన చేనేత వ్యతిరేక విధానాలు, జౌళి అనుకూల విధానాలు, ఆచరణలు ప్రధాన కారణాలు అని తెలియజేశారు. అలాగే చేనేతల న్యాయమైన కోరికలు సాధించుట కొరకై చలో మంగళగిరి చేనేత గర్జన మహాసభను 16 చేనేత సంఘాలు కలిసి ఒక ఐక్య కార్యాచరణ కమిటీగా ఏర్పడి చేనేత మహాగర్జన మహాసభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మా యొక్క న్యాయమైన డిమాండ్లు నేతన్న నేస్తం పథకాన్ని వెంటనే అమలు పరచాలి, చేనేత కార్మికులకు 50 ఏళ్ళకే పింఛన్ కార్యక్రమం పునరుద్ధరించాలి, 200 యూనిట్లు ఉచిత కరెంటు వెంటనే అమరపారచాలి, జీఎస్టీని వెంటనే రద్దు పరచాలి, చేనేతన్నలకు మూడు సెంట్లు భూమి ఇచ్చి అందులో హౌస్ - కం- వర్క్ షెడ్లను ప్రభుత్వం నిర్మించాలి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలి పేర్కొన్నారు. అదేవిధంగా ఈ యొక్క చలో మంగళగిరి కార్యక్రమంలో చేనేత కార్మికులు, చేనేత మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ చేనేత మాస్టర్ వీవర్స్ అండ్ కార్మికులు పముజుల బుజ్జయ్య, పడవల వెంకట శేషయ్య, కన్నా వెంకట శేషయ్య, మారెం వాసు, కొలమల నాగరాజు, నాపారామారావు, కటికాల మోహన్, కన్నా వెంకటేశ్వర్లు, మదిరి వెంకటేశ్వర్లు, సీతా శ్రీను, మోహన్, పముజుల సురేంద్ర, ఎర్రమల్లి పందిరి శ్రీరాములు, దిరిశం అన్నపూర్ణ, చొప్ప శ్రీనివా సులు, పంపన శ్రీను, దూబ సూర్యనారాయణ, పందిరి మల్లేశు పాల్గొన్నారు.

## బొమ్మరాజు చెరువులో నేత్ర వైద్య శిబిరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజు చెరువు గ్రామంలో విపిఆర్ నేత్ర కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరమును సొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు యాదవ్ మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ యాదవ్ సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డిలు సందర్శించి శిబిరం విజయవంతం అయ్యేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. వీపీఆర్ దంపతులు వెనుకబడిన నియోజకవర్గమైన ఉదయగిరిలో ఈ శిబిరాన్ని ప్రారంభించి వేలాదిమందికి వైద్య పరీక్ష నిర్వహించి పెద్ద ఎత్తున కళ్ళజోళ్లను అందిస్తున్నారన్నారు కంటి సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరూ ఈ శిబిరాన్ని సద్వినియోగపరుచుకొని తమ కంటిచూపును మెరుగుపరచుకోవాల్సిందిగా వారు కోరారు ఈ శిబిరానికి 260 మంది హాజరు కాగా పరీక్షల అనంతరం 130 మందికి కళ్ళజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో దుద్దిగుంట శ్రీనివాసులు రెడ్డి చల్ల మాల్యాద్రి తేళదాల కృష్ణయ్య చల్లా యానాదయ్య కొండపల్లి వెంకటేశ్వర నాయుడు ఆరికొండ శ్రీనివాసులు ఎన్నపల్లి పెంచలరావు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతికి నివాళి



**కావలి, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ ప్రముఖ పారిశ్రామికవేత్త ఐలాపురం వెంకయ్య ఆదివారం మరణించారు. కావలి పట్టణంలో సోమవారం స్థానిక వైకుంతపురం సెంటర్ నందు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ బీసీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ కుమ్మరి సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ.. బడుగు బలహీనవర్గాల కోసం, కుమ్మరి కులస్తుల ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప వ్యక్తి ఐలాపురం వెంకయ్య ఆదివారం మరణించడం బీసీ సమాజాన్ని, కుమ్మరి కులస్తులను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మరి సంఘం నాయకులు, అడ్వకేట్ బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఐలాపురం వెంకయ్యని స్ఫూర్తిగా తీసుకొని బీసీల ఆత్మగౌరవం కోసం, కుమ్మర్ల అభ్యున్నతి కోసం రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు బెజవాడ ఏడుకొండలు, బెజవాడ రవీంద్ర, గుడ్లూరి మాల్యాద్రి, యేగూరి చిన్నపుల్లయ్యా, కొర్రపాటి బాలయ్య, బెజవాడ సప్తగిరి, మన్నేపల్లి తిరుపాలు, మన్నేపల్లి భాస్కర్, మన్నేపల్లి పెంచలయ్య, నాగేశ్వరావు, యేగూరి బాబీ, బెజవాడ వేణు మాధవ్, బీసీ నాయకులు అద్దంకి ప్రభాకర్, నాయుడు పరిశుద్ధరావులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 46 అర్జీలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పాల్గొని అర్జీ దారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులందరూ 300 చ.అ ఉచిత టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నోటీసులు ఇచ్చినప్పటికీ గృహాలకు రిజిస్ట్రేషన్ చేసుకోకుండా స్వాధీనం పొందని 508 టిడ్కో గృహాలను అర్హులైన ఇతరులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 ద్వారా అందజేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేశామని కమిషనర్ ప్రకటించారు. 365 చ.అ, 430 చ.అ టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకొని సంబంధిత సచివాలయంలో, నెల్లూరు నగరపాలక సంస్థలోని హౌసింగ్ విభాగాన్ని సంప్రదించాలని కమిషనర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా టిడ్కో హౌసింగ్ 14, టౌన్ ప్లానింగ్ 12, రెవెన్యూ 07, ఇంజనీరింగ్ 07, పబ్లిక్ హెల్త్ 04, అకౌంట్ సెక్షన్ 02, మొత్తం 46 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రహంతు జానీ, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దినేష్, పట్టణ ప్రణాళికా విభాగం ఇంచార్జ్ సిటీ ప్లానర్ రఘునాథ రావు, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీ కోసం పని చేద్దాం : మాజీ మంత్రి కాకాణి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మేజర్ గ్రామ పంచాయతీలోని ప్రధాన నాయకులతో సోమవారం కమిటీల నియామకంపై మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బలంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసి ఐకమత్యంగా పనిచేద్దామని పార్టీ కష్టకాలంలో జెండాని భుజాన వేసుకుని మోసే వాళ్లను గుర్తుంచుకొని, భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ విస్తృత స్థాయి కమిటీల రూపకల్పనకు నాంది పలికాం. పార్టీ అధికారంలో లేకున్నా ఉత్సాహంగా, ఉల్లాసంగా కమిటీల నియామకంలో నాయకులు, కార్యకర్తలు, కలిసి పని చేయడం అత్యంత సంతోషం కలిగించే విషయమని పార్టీ కోసం అంకితభావంతో పనిచేసేవారికి పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా నిలుస్తామని తెలియచేశారు. నాయకుల మధ్య ఎటువంటి అభిప్రాయ బేదాలకు తావు లేకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి పని చేయాలన్నారు. జగనన్న 2.0లో కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామని ఇప్పటికే మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గపు పోకడలతో ప్రజలను మోసం చేస్తుంది. కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడంతోపాటు, ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. సోమిరెడ్డి లాంటి నాయకులు ఇరిగేషన్ పనులు చేయకుండానే దొంగ బిల్లులు చేసుకోవడం చూస్తుంటే, రైతులను అడ్డుపెట్టి ప్రజాధనాన్ని ఎలా దోచుకుంటున్నారో అర్థమవుతుంది. సర్వేపల్లిలో నిద్రలేచినప్పటి నుండి దోపిడీకి పాల్పడడం తప్ప, ప్రజల గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ప్రతిపక్షంలో ఉన్నా, ప్రజల పక్షాన నిలిచి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు పోరాడుతాం. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త, నడుం బిగించాల్సిన సమయం ఆసన్నమైంది తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు జడ్పీటీసీ తెనాలి నిర్మల, కోణం బ్రహ్మయ్య, పెద్దమల్లు రమణారెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, చెమికల వెంకటేశ్వర్లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేయర్ నోటిఫికేషన్ వెంటనే రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వేయాలి : కాంగ్రెస్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** గత 16 రోజులుగా గిరిజన నాయకులు మున్సిపల్ మేయర్ నోటిఫికేషన్ వేయా లని చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, గిరిజన సంఘాల నేతలు జయవర్ధన్ రాష్ట్ర గిరిజన నాయకులు కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్ష మొదటి రోజు ఆయన సోమవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా 243 జెడ్ఏలో పేర్కొన్న విధంగా 30 రోజుల్లో ఖాళీ అయిన మేయర్ స్థానానికి నోటిఫికేషన్ ఇవ్వవలసిన బాధ్యత రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్‌పై ఉందని, స్వయంగా కలిసి ఎలక్షన్ కమిషన్కు విజ్ఞప్తి చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. 74వ రాజ్యాంగ సవరణ ద్వారా 243 ఆర్టికల్ ప్రకారము అనేక దశాబ్దాల తర్వాత గతంలో యానాది మహిళకు మేయర్ పదవి వస్తే, ఎన్నో అవమానాలు, వివక్ష ఎదుర్కొన్నారని సంజయ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము స్థానిక సంస్థలకు రాజ్యాంగబద్ధ హోదా కల్పిస్తూ చర్యలు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కాంట్రాక్టర్లు, పెత్తందార్ల చెప్పు చేతల్లో ఉండి ప్రజల హక్కులను కాలరాస్తున్నారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఓట్ల సమయంలో ఎస్సీ, ఎస్టీ మైనారిటీ బిసి మహిళల వద్ద దొంగ ఏడుపులు ఏడ్చి ఓట్లు దండుకొని, గద్దెనెక్కిన తర్వాత ప్రజలను పీల్చుకు తింటున్నారని లీగల్ సెల్ చైర్మన్ సుధీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

## 26న మేయర్ ఎన్నికపై ప్రత్యేక సమావేశం

**ఆన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి రాజ్యాంగబద్ధంగా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేస్తుందని తాను ముందే చెప్పానని ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ సోమవారం తెలిపారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా పనిచేస్తుందని, తాత్కాలిక మేయర్‌గా మాత్రమే తాను ఇప్పటి వరకు పనిచేశానన్నారు. రాజ్యాంగం ప్రకారం కొత్త మేయర్‌ను ఎన్నుకునే వరకు ఇన్చార్జి మేయర్ ఉంటారని, అది కూడా తెలియకుండా కొంత మంది గిరిజనులకు తామేదో అన్యాయం చేసిన మాట్లాడడం సరికాదన్నారు. ఎన్నికల కమిషన్ ఈనెల 26వ తేదీ మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని రాజ్యాంగం ప్రకారం నూతన గిరిజన మేయర్ ఎన్నిక జరుగుతుందన్నారు. త్వరలోనే నూతన మేయర్‌ను కూడా ప్రకటిస్తామన్నారు.

## పవురికి మహా గౌడ సంఘం ఆధ్వర్యంలో సత్కారం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పద్మశాలి కుల బాంధవుడైన బుధవరపు బాలాజీని మహాగౌడ్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మన్యం రాము అధ్యక్షతన జిల్లా సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా పద్మశాలి సంఘాలలో మరియు చేనేత సంఘాల్లో బీసీ సంఘాల్లో ఎన్నో కార్యక్రమాలు ఉద్యమాలు పోరాటాలు చేశాను. నా యొక్క ప్రయాణం నేపథ్యం గమనించి జాతీయ అధ్యక్షులు పార్టీ నాయకులు బోడె రామచంద్ర యాదవ్ జిల్లా అధ్యక్షులుగా నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు ఆయనకు మరీ మరీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, బీసీవై పార్టీ తరఫున అన్ని వర్గాలను కలుపుకొని ప్రజా సమస్యల మీద మరింత బలంగా పనిచేస్తానని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తహసిల్దార్ ఇప్పలపల్లి రామాంజనేయులు, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, ఇప్పలపల్లి కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యాపారస్తులను సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

**▶ అనంతసాగరం మండలం మద్యం యజమానులు**

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 20శాతం లాభం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ పరిస్థితి ప్రస్తుతం కనిపించడం లేదు మద్యం యజమానుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని అనంతసాగరం మండలం మద్యం దుకాణాల యజమానులు విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మద్యం అమ్మకాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు. రానున్న మూడు నెలలు మద్యం దుకాణాల యాజమానుల కష్టాలు తప్పవని తెలిపారు. మార్చి, ఏప్రిల్,మే నెలలోకల్లు సీజన్ కావడంతో మద్యం అమ్మకాలు తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం అమ్మకాలు ఇలాగే కొనసాగితే నష్టాలు పెరుగుతాయని, రోజువారి ఖర్చులు,అద్దెలు, సిబ్బంది జీతాలు భరించడం కష్టంగా మారుతుందని తెలిపారు.చివరికి షాపులు మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని యజమానులు వాపోతున్నారు. మద్యం షాపుల దుకాణాల లైసెన్స్ ఫీజులు పెరగడం వల్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. మద్యం దుకాణాల పర్మిట్ రూమ్ కోసం ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని యజమానులు ఆరోపిస్తున్నారు. ఖర్చులు పెరిగి లాభాలు తగ్గడంతో నష్టాలే మిగులుతాయని తెలిపారు. అనంతసాగరం మండలంలోని మద్యం దుకాణాల యజమానుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వివరించారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసిన సొసైటీ చైర్మన్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును సోమవారం వింజమూరు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు వింజమూరు మండలంలో నెలకొన్న పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు సమస్యలను పరిష్కరించి రైతులకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. జాయింట్ కలెక్టర్ వెంటనే శాఖా పరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని చల్లా తెలిపారు.

## 'గండికోట'కు శ్రీకృష్ణదేవరాయలు పురస్కారం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్ర పురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గండికోట సుధీర్ కుమార్‌ను శ్రీకృష్ణదేవరాయలు పురస్కారం వరించింది. సాహితీవేత్త, సాహితీ సమరంగణ సార్వభౌములు, ఆంధ్రభోజుడు అయిన శ్రీకృష్ణదేవరాయలు పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. వైయస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారిమఠం శ్రీ అచలానంద స్వామి ఆశ్రమంలో సోమవారం జరిగిన శ్రీకృష్ణదేవరాయలు జయంతి కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామి అచలానంద మాట్లాడుతూ.. తెలుగు భాష సాహిత్యాన్ని, శాసనాల విశిష్టతను తర్వాతి తరాల వారికి అందిస్తూ దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవ రాయల సాహిత్య సంపదను అందరికీ అందిస్తున్న గండికోట సుధీర్ కుమార్ కు ముఖ్య అతిధుల చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందజేసి అభినందించారు. పురస్కారం అందుకున్న సుధీర్ కుమార్‌ను ఎంఈఓ దిలీప్ కుమార్, రత్నం, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు అభినందించారు.

## కామాక్షితాయి దర్శనానికి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ అర్చకులు సోమిరెడ్డికి వేద ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కీలుకుప్ప శ్రీనివాసులు, ముంగర సుధాకర్, ఆలయ అర్చకులు వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పోలీసుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** పోలీసు కుటుంబాల సంక్షేమమే పరమావధిగా దాతృత్వాన్ని చాటుకుని, విధులు నిర్వహిస్తూ అకాల మరణం పొందిన ముగ్గురు పోలీసు కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ డా. అజిత వేజెండ్ల కారుణ్య నియామకాల ప్రకారం టైపిస్టులుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు. పోలీసు శాఖ క్రమశిక్షణతో కూడినదని, సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా ఎస్పీ వారికి సూచించారు. అనంతరం ఉద్యోగాలు అందించినందుకు పోలీస్ కుటుంబ సభ్యులు జిల్లా ఎస్పీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీమతి సౌజన్య, ఏవో చంద్రమౌళి, ఏ-సూపరింటెండెంట్ సురేష్, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ముందుకుసాగని

# గృహనిర్మాణం



**18.6శాతం మాత్రమే నిర్మాణాలుపూర్తి**

**ఎస్సీ, ఎస్టీ, బీసీలకు నిధులు పెంచినా ఫలితం శూన్యం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ఏడాదిన్నరకాలంగా మంజూరైన పక్కాగృహాల నిర్మాణం పరిస్థితి చూస్తుంటే ఏమాత్రం ముందుకు సాగడం లేదు. మండలంలోరిటీవల పరిశీలిస్తే కేవలం 18.6 శాతం గృహాలు మాత్రమే పూర్తికాగా 24 గృహాల పనులు ప్రారంభం కాకపోగా 352 గృహాలు పునాదులకే పరిమితమై ఉన్నాయి. నుడా, పిఎంఏవై పథకాల ద్వారా ఆత్మకూరు మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరంకు గాను 569 గృహాలు ప్రభుత్వం నుండి మంజూరయ్యాయి. మండలంలోని అప్పారావుపాళెంకు 6, ఆరవేడుకు 1, బండారుపల్లికి 26, బట్టేపాడుకు 34, బోయల చిరువెళ్ళకు 55, చెర్లోయడవల్లికి 45, దేపూరుకు 2, కరటంపాడుకు 59, మహిమలూరుకు 105, మురుగుళ్ళకు 21, నాగులపాడుకు 4, నల్లపురెడ్డిపల్లికి 7, నారంపేటకు 8, నువ్వురుపాడుకు 8, పడకండ్లకు 23, పమిడిపాడుకు 4, రావులకొల్లుకు 3, వాసిలికి 76, వెన్నవాడకు 5 ఇళ్ళు మంజూరయ్యాయి. అందులో 106గృహాల నిర్మాణాలు పూర్తికాగా 24 నిర్మాణాలు ప్రారంభం కాలేదు. 352గృహాలు పునాదుల కన్నా తక్కువలో నిలిచిపోయి ఉన్నాయి. 35గృహాలు పునాదుల స్థాయిలో, 9గృహాలు లింటిల్‌లెవల్‌లో, 19గృహాలు రూప్‌లెవల్‌లో, 27గృహాలు శ్లాబ్‌లెవల్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కో గృహానికి 1.80లక్షల రూపాయలు వంతున మంజూరు చేస్తుండగా ఇటీవల అదనంగా బిసిలు, ఎస్‌సిలకు 50 వేల రూపాయలు, ఎస్‌టిలకు 70వేల రూపాయల వంతున మంజూరుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా గృహనిర్మాణంలో పురోగతి అత్యంత నీరసంగా కన్పిస్తోంది. కాగా మండలంలో గృహాలు మంజూరు చేయాలంటూ ఆన్‌లైన్‌లో 919మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 569మందిమాత్రమే తగిన డాక్యుమెంట్లు జతపరచగా మిగతావారు జతపరచలేదు. మండలంలోని అప్పారావుపాళెంలో ఆరుగృహాలకుగాను 2 పూర్తయ్యాయి. ఆరవేడులో 1 గృహం కాగా అది పూర్తయింది. బండారుపల్లిలో 26కు గాను ఒక్కటికూడా పూర్తికాలేదు. బట్టేపాడులో 34 గృహాలకుగాను 3 పూర్తయ్యాయి. బోయలచిరువెళ్ళలో 55 గృహాలకుగాను 9పూర్తయ్యాయి. చెర్లోయడవల్లిలో 45 గృహాలకు గాను 15 పూర్తయ్యాయి. దేపూరులో 2 ఇళ్ళకుగాను ఒక్కటికూడా పూర్తికాలేదు. కరటంపాడులో 59గృహాలకుగాను 3పూర్తయ్యాయి. మహిమలూరులో 165గృహాలకుగాను 17 పూర్తయ్యాయి. మురుగుళ్ళలో 21గృహాలకుగాను ఆరు పూర్తికాగా నాగులపాడులో నాలుగు గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నల్లపురెడ్డిపల్లిలో 7గృహాలకుగాను ఐదు పూర్తయ్యాయి. నారంపేటలో 8గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నువ్వురుపాడులో 8గృహాలకుగాను నాలుగు పూర్తయ్యాయి. పడకండ్లలో 23 ఇళ్ళకుగాను 9పూర్తికాగా పమిడిపాడులో 4ఇళ్ళకుగాను నాలుగు పూర్తికాగా రామస్వామిపల్లిలో 17కు గాను ఒక్కటి, రావులకొల్లులో 3కు గాను 3, వాసిలిలో 76కు గాను 18, వెన్నవాడలో 5కు గాను 3 పూర్తయ్యాయి. అర్హులందరికీ అవసరమైనన్ని గృహాలు మంజూరు చేయించేందుకు ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సిద్ధంగా ఉండగా గృహాలను వెంటనే ప్రారంభించి పనులు పూర్తి చేయాలని పదే పదే అధికారులు కోరుతున్నా ఆత్మకూరు మండలంలో గృహనిర్మాణం అత్యంత నత్తనడకన సాగుతోంది. మరి పురోగతి లభిస్తుందో లేదో చూడాల్సి ఉంది. అదీగాక లబ్దిదారులకు గతంలో లేఅవుట్‌లలో స్థలాలు కేటాయించి ఉన్నా.. వారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయినా లక్ష్యసాధనలో ఫలితం నిరాశాజనకంగా ఉంది.

## పొదలకూరులో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అంబేద్కర్ భవనంలో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకలను మండల శ్రీకృష్ణరాయుల బలిజ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదుపరి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు కొత్తలూరు కోటేశ్వరరావు, బలిజ యువత నాయకులు కలగట్ల సందీప్ మాట్లాడుతూ.. శ్రీకృష్ణ దేవరాయలు తన పాలనలో సమాజ అభ్యున్నతికి చేసిన సేవలను స్మరించారు. కార్యక్రమంలో మండల బలిజ సంఘం అధ్యక్షులు మలిశెట్టి శివశంకర్, సెక్రటరీ గంటా సుధాకర్, ట్రెజరర్ కలగట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు వల్లూరు రఘురామయ్య, జనకాల వెంకటేశ్వర్లు, పామూరు కృష్ణయ్య, లక్కకుల అశోక్, రఘు, దాసినేటి అనిల్, మనోజ్, అలహరి బాబ్జి, పాపిశెట్టి విష్ణు, వల్లూరు వంశీ పాల్గొన్నారు.

## స్వరలింగేశ్వరుడికి కళ్యాణ నృత్య నీరాజనం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేట స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్ వద్ద వెలిసిన శ్రీ స్వర్ణ లింగేశ్వరస్వామి మహాశివరాత్రి వైభోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం శ్రీ భవాని సమేత శ్రీ స్వర్ణలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం శాస్త్రీయ, వైదిక సాంప్రదాయంలో ఘణపాటి వేదగిరి ఫణి శర్మ, ఇసుకపల్లి యశ్వంత్ కుమార్ శర్మ, విజయ్ కుమార్ శర్మలు గణపతి పూజ, భరతనాట్య కోలాటాల సంగీత నాదార్చనలతో కన్యాదానం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, పుష్పాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీ స్వరలింగేశ్వర స్వామి మూలపేట నగరోత్సవం చేశారు.

## మహాశివరాత్రి ఉత్సవాల వేడుకలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని దుర్గామిట్టలో వెలిసిన రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా 4 రోజు సోమవారం ఉదయం 8 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం, మహానివేదన, మంత్ర పుష్ప నీరాజనాలు కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 6 గంటలకు వేదపారాయణం, నాదస్వర కచ్చేరి, రాత్రి 7 గంటలకు మీనాక్షి సమేత సుందరేశ్వర స్వామి వార్ల కళ్యాణం, రాత్రి 7.30 గంటలకు కుంభ హారతులు, రాత్రి 9 గంటలకు శ్రీ సుందరేశ్వర స్వామి వారికి గజవాహన సేవ ఉత్సవం జరిగింది. కార్యక్రమాలకు ఉభయకర్తలుగా కీర్తిశేషులు ఆల్తూరు ఆదినారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి శ్రీమతి ఆల్తూరు సులోచనమ్మ, కుటుంబ సభ్యులు గిరీష్ కుమార్‌రెడ్డి - లత, మహేష్‌కుమార్ రెడ్డి, రాధిక వ్యవహరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీవార్ల దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ ఛైర్మన్ ఏలూరు శిరీష, ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షణలో జరిగాయి.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని వైఆర్ జూనియర్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగి వ్యక్తి చనిపోయిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఏఎస్ పేట మండలం రాజవోలు గ్రామానికి చెందిన కూరపాటి లక్ష్మీ సురేష్ దంపతుల కుమారుడైన కూరపాటి సురేంద్ర (27) వింజమూరులోని అపోలో ఫార్మసీలో రెండు నెలల క్రితం విధుల్లో చేరారు. సోమవారం విధి నిర్వహణలో భాగంగా మధ్యాహ్నం 1 గంట డ్యూటీకి హాజరై సాయంత్రం సమయంలో షాపు వద్ద నుండి పల్సర్ బైక్‌పై బయలుదేరాడు. బంగ్లా సెంటర్‌కు వస్తుండగా మధ్యలో వైఆర్ జూనియర్ కళాశాల సమీపంలో స్పీడ్ బ్రేకర్ దాటి వస్తు తిరిగి రోడ్డు ఎక్కే సందర్భంలో బండి అదుపు తప్పి పడిపోగా వెనుక వైపు నుంచి వస్తున్న ఉదయగిరి డిపో బస్సు అతని మీదుగా ఎక్కి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందారని స్థానికులు తెలిపారు. స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు తీసుకువెళ్లగా వైద్యాధికారి పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు ధృవీకరించారు. పోస్టుమార్టం నిమిత్తమై భౌతిక దేహాన్ని ఆత్మకూరుకు తరలించారు. సంబంధిత పోలీసులు వైద్యశాలకు చేరుకొని సమాచారం సేకరించారు. మృతునికి భార్య, రెండు సంవత్సరాల పాప ఉన్నారు.